రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి, స్వీట్లు పంచి పెట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్కూల్, కాలేజీలు, సంఘాలు, పార్టీ ఆఫీసులతోపాటు వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులతోపాటు పలువురికి ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు, నగదు అందజేశారు. ఈసందర్భంగా అక్కడక్కడ నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ జరిగింది. చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున బహుమతులు ప్రదానం చేశారు. శంకరపట్నం మండలం కొత్తగట్టులో న్యాయవాది శ్యామ్‌సుందర్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు.


చిగురుమామిడి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


హుజూరాబాద్ కోర్టు ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జీలు, పోలీసులు, కోర్టు సిబ్బంది



చొప్పదండి: నవోదయ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


గంగాధర: మధురానగర్‌లో వద్ద జెండా వందనం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


తిమ్మాపూర్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్‌లో బహుమతులతో విద్యార్థులు


గన్నేరువరం: మండల పరిషత్‌లో ఎంపీపీ, ఎంపీడీవో


శంకరపట్నం: విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత


మానకొండూర్: బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్


గంగాధర: బూర్గుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మానకొండూర్ ఎంపీడీఓ కార్యాలయంలో..


మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


మానకొండూర్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో..


మానకొండూర్: బీజేపీ కార్యాలయంలో


తిమ్మాపూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కనకయ్య


రామడుగు: జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో భాస్కర్‌రావు, ప్రజాప్రతినిధులు


ఇల్లందకుంట: శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో..


జమ్మికుంట: వ్యవసాయ మార్కెట్‌లో ఆవరణలో జెండా ఎగురవేస్తున్న కార్యదర్శి రెడ్యానాయక్


జమ్మికుంట: జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఐ రమేశ్, పోలీసు సిబ్బంది

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

గన్నేరువరం: మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి తెలిపారు. చొక్కారావుపల్లెలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, సీసీ రోడ్డు పనులు, సాంభయ్యపల్లెలో జీపీ, మైలారంలో మహిళ సమైఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, గన్నేరువరంలో మండల విద్యావనరుల కేంద్రం, మధ్యాహ్న భోజన గది, సైన్స్‌ల్యాబ్, గునుకుల కొండాపూర్‌లో రజక, ఆరె సంఘం భవనాలు, గుండ్లపల్లిలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీని ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపిక



అభినందిస్తున్న ప్రిన్సిపాల్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామం ఏకశిల పాఠశాల పదో తరగతి విద్యార్థిని జి.స్పందన ఈనెల 28న విజయవాడలో నిర్వహించే జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ దినేశ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థి ఎంపిక పట్ల ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, స్టాఫ్ ఇన్‌చార్జి నరేశ్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన యువకుడు ముదిగంటి రమేశ్ (32)చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి సోదరుడు, పోలీసులు తెలిపిన వివరాలు.. రమేశ్ కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. బుధవారం పురుగుల మందు సేవించడంతో కుటుంబ సభ్యులు హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడని, మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారని ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు.

కష్టపడితేనే ఉద్యోగులకు గుర్తింపు

రామడుగు: ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు వస్తుందని తహసీల్దార్ భాస్కర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్‌ఐ ఖండేరావు బాలకిషన్ ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు తహసీల్దార్, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలకిషన్ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.


ఆర్‌ఐ బాలకిషన్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ భాస్కర్, సిబ్బంది

ఓటుహక్కుపై అవగాహన

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మంగతాయారు ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగించుకొనే విధానం వివరించారు. ఓటుహక్కు ద్వారా తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ తరగతి గది ప్రతినిధిని ఎన్నుకున్నారు. కేంద్రీయ విద్యాలయం పరీక్షాపే చర్చ టాపిక్‌లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన వి. శివ, అవంతిక ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన పెయింటింగ్, వ్యాస రచన ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు పొందిన పన్నెండు మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు, మెడల్స్ ప్రదానం చేశారు.

ఫ్రెండ్లీ క్రికెట్ విజేత బీఆర్‌ఎస్


బహుమతులు అందుకుంటున్న బీఆర్‌ఎస్ జట్టు

గంగాధర: మండలంలోని మధురానగర్‌చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో బీఆర్‌ఎస్ జట్టు విజేతగా నిలిచింది. పోటీల్లో బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, గంగాధర ప్రెస్‌క్లబ్ జట్లు పాల్గొన్నాయి. బీజేపీ జట్టుపై బీఆర్‌ఎస్, ప్రెస్‌క్లబ్ జట్టుపై కాంగ్రెస్ టీమ్‌లు గెలిచాయి. ఫైనల్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ జట్లు పోటీ పడగా బీఆర్‌ఎస్ జట్టు విజయం సాధించింది. గెలిచిన టీమ్‌కు కాసారం సర్పంచ్ వేముల దామోదర్ బహుమతులు అందజేశారు.

పదేళ్లుగా బహుమతులు

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టిముక్కల రవీందర్‌రావు అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో పదేళ్లుగా బహుమతులు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో సైతం ఎవరికైనా ఆపద వస్తే తనవంతు సాయం అందిస్తూ పలువురి మన్నన పొందుతున్నారు.

జీపీ పాలకవర్గానికి సన్మానం


బేతిగల్‌లో కో ఆప్షన్ సభ్యుడికి సన్మానం

వీణవంక: జీపీ పాలకవర్గ పదవీకాలం ఈ నెలతో ముగిస్తుండటంతో మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులను జీపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నర్సింగాపూర్‌లో సర్పంచ్ గంగాడి సౌజన్యతిరుపతిరెడ్డిని ప్యాక్స్ చైర్మన్ మవ్వురం విజయభాస్కర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మోరె సారయ్య, గంగాడి సౌజన్య, ఎంపీటీసీ మోరె స్వామి, కోఆప్షన్ సభ్యులు రవీందర్‌రావు, సత్యనారాయణ, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు గొట్టిముక్కల రాజేశ్వర్‌రావు, కొక్కిరాల కిరణ్‌రావు, సంతోష్, తదితరులు ఉన్నారు.

అవార్డులు ప్రదానం



చొప్పదండి: తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌ఐసీ ద్వారా ఇంటింటి ఇన్నోవేషన్ అవార్డులు ప్రకటించింది. మండలంలోని పెద్దకూర్మపల్లి గ్రామానికి చెందిన మావురం మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం గణతంత్ర దినోత్సవాల్లో అవార్డు అందుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురికి అవార్డులు ప్రకటించగా సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య, ఉప సర్పంచ్ దామోదర్‌రెడ్డి, కార్యదర్శి పద్మలత అవార్డును రైతుకు అందించారు. మోటారు ద్వారా నేరుగా పొలానికి ఫెర్టిలైజర్స్, ఆర్గానిక్ ద్రవాలను పంపించే సులభతర మార్గం రూపొందించినందున మల్లికార్జున్‌రెడ్డి అవార్డుకు ఎంపికయ్యారు. గ్రామీణ స్థాయి నుంచి ఆవిష్కరణలను బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 51 మంది రైతులకు అవార్డులు ప్రకటించిందని రైతు తెలిపారు.

నియామకం


చంద్రారెడ్డికి నియామకపత్రం ఇస్తున్న కుమారస్వామి

గన్నేరువరం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మండలంలోని పీచుపల్లి గ్రామానికి చెందిన పీచు చంద్రారెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు శుక్రవారం కరీంనగర్‌లో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు. చంద్రారెడ్డికి నియామకపత్రాన్ని ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి అందజేశారు. ఈసందర్భంగా నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర చైర్మన్ సీమ శ్రీనివాస్‌తో పాటు జిల్లా చైర్మన్‌కు చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

వీణవంక:మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పెరమండ్ల సంపత్‌ను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ సీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఊకంటి మల్లాచారి నియామకపత్రాన్ని సంపత్‌కు అందించారు. ఈసందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల సమస్యల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియామకానికి కృషి చేసిన సీమ శ్రీనివాస్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

టూవీలర్ మెకానిక్స్ అసోసియేషన్

చొప్పదండి: ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడుగా పిట్టల సత్యం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గోరంటల తిరుపతి, కోశాధికారిగా సామల వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా పూసాల మహేశ్, సహకార్యదర్శిగా చంద్రయ్యను ఎన్నుకున్నారు.

● సాక్షి యూనిట్ ఆఫీస్‌లో గణతంత్ర వేడుకలు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ వైద శ్రీనివాస్ జాతీయ పతాకం ఎగురవేశారు. సర్క్యులేషన్ అసిస్టెంట్ మేనేజర్ మధుకర్‌రెడ్డి, ప్రొడక్షన్ అసిస్టెంట్ మేనేజర్ ఓంప్రకాశ్, తిమ్మాపూర్ రిపోర్టర్ బత్తుల రాకేశ్, సబ్‌ఎడిటర్లు సంపత్, వీర్రాజు కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీలు, తదితరులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్

బీజేపీలో చేరిక

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్‌రెడ్డి శుక్రవారం బీజేపీలో చేరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ తన కార్యాలయంలో సర్పంచ్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రామడుగు మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, నాయకులు మేకల ప్రభాకర్‌యాదవ్, బండ రమణారెడ్డి, ఉప్పు రాంకిషన్ పలువురు పాల్గొన్నారు.


పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ బండి సంజయ్

స్పోర్ట్స్ యూనిఫామ్స్, నోట్‌బుక్స్ పంపిణీ


రామడుగు: విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న వెంకటేశ్వర్‌రావు

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు శుక్రవారం రూ.50 వేలతో స్పోర్ట్స్ యూనిఫామ్స్, షూ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయి చేరుకోవడానికి కృషి చేయాలని, ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సైకాలజిస్ట్ గాలిపెల్లి నాగేశ్వర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నీటివసతితో పాటు విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మజ, ఎంపీపీ కవితలక్ష్మణ్, జడ్పీటీసీ లక్ష్మీ, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, సర్పంచ్ జగన్మోహన్‌గౌడ్, వైస్ ఎంపీపీ రాజగోపాల్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గం అధ్యక్షుడు పాల దిలీప్ నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొల్లి మమత, హెచ్‌ఎం అంజూర, నాయకులు తాళ్ల సురేశ్, తాళ్ల శ్రీనివాస్, మధు, బొబ్బిలికుమార్, రాకేశ్, రమేశ్ ఉపాధ్యాయులు సుజాత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


గంగాధర: నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న దిలీప్